క్లుప్తంగా

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



తాడికొండ: మండల కేంద్రమైన తాడికొండలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వేసవి నేపథ్యంలో పూడుకుపోయిన కాలువల్లో అడ్డుగా ఉన్న షిల్ట్ తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలానికి ముందే పారుదల వ్యవస్థను ప్రక్షాళన చేసి మురుగు నీటి నిల్వలు లేకుండా చేయడం జరుగుతుందని కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని నిత్యాన్న దానానికి రూ.50 వేలు విరాళం



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానానికి గుంటూరు జిల్లా మంగళగిరి వాస్తవ్యులు లంకా జగదీష్ బాబు, సమ్య దంపతులు రూ.50 వేలు విరాళం అందించారు. శనివారం ఉదయం ఆలయానికి చేరుకున్న వారు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఏసీ ఎస్ఎస్ చక్రధరరావుకు విరాళ నగదు అందజేశారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మహంకాళేశ్వరి ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం: మండలంలోని 113తాళ్లూరు గ్రామంలోని మహంకాళేశ్వరి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం వేదపండితులతో గణపతిపూజ, పుణ్యాహవాచనం, అఖండ మండపారాధన పూజలు చేస్తారని చెప్పారు. అనంతరం కాళీమాతకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అష్టోత్తర, సహస్రనామ పూజలు చేస్తారన్నారు. చండీహోమం, కోటి కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా శనివారం ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 205 మంది రోగులకు ఆరోగ్య సిబ్బంది షుగర్, బీపీ, థైరాయిడ్, యూరిన్ పరీక్షలు చేశారు. వైద్యురాలు శ్వేత రోగులను పరిశీలించి మందులు అందజేశారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీ స్పందన, ఏఎన్ఎం మాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో అన్ని వర్గాలకు న్యాయం

ఫిరంగిపురం: బీసీలతో పాటుగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ బీసీ సంఘ నాయకుడు పి.బాబురావు అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ బీసీల్లో అన్ని కులాల వారికి భరోసా ఇచ్చిన సీఎం జగన్ వారికి రాజకీయంగా పెద్దపీట వేశారన్నారు. గత టీడీపీ హయాంలో బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.

నిరుద్యోగ యువతకు ట్యాలీ కోర్సులో ఉచిత శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కడపలో ట్యాలీ, కంప్యూటర్ నైపుణ్యంపై ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి హరిప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన 18 నుంచి 26 ఏళ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థులకు కడపలో 35 రోజుల పాటు ఉచిత భోజన, వసతితో కూడిన శిక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. ట్యాలీ ప్లస్ జీఎస్టీ, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్, కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్‌తో పాటు వర్క్‌ప్లేస్ ఎథిక్స్‌పై అత్యుత్తమ శిక్షణ కల్పించి, శిక్షణానంతరం వివిధ సంస్థల్లో నెలకు రూ.15 వేలకు పైబడిన వేతనంతో నూరు శాతం ఉద్యోగాలను చూపిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 90004 87423 నంబర్లో సంప్రదించాలని కోరారు.

మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్య
- నగరంలోని పలు వార్డులు, ఎల్‌బీ నగర్, పాత ఇప్పటంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ప్రచార పర్వం



ఎన్నికల ప్రచారంలో మురుగుడు లావణ్యకు హారతిస్తున్న స్థానిక మహిళలు

మంగళగిరి: రాష్ట్ర చరిత్రలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని బీసీలు అధికంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో బీసీ మహిళ కోటాలో తనకు అవకాశం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్య అన్నారు. శనివారం ఆమె నగరంలోని ఎల్‌బీ నగర్, పాత ఇప్పటం, నారాయణ హోటల్ వద్ద నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. మురుగుడు లావణ్య మాట్లాడుతూ తాను స్థానికురాలిని కావడంతో అంతా తనను సొంత బిడ్డలా ఆదరిస్తున్నారన్నారు. నగరంలోని ప్రతి వార్డులో తన ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎనిమిది, తొమ్మిది వార్డుల్లోని భూములు 22ఏ జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి స్థానికులు కొందరు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరిస్తానని స్థానిక ప్రజలకు ఆమె హామీనిచ్చారు. నాన్‌లోకల్ అభ్యర్థి లోకేష్ గెలిస్తే తాను ఎక్కడ ఉంటాడో తెలియని పరిస్థితి కాబట్టి స్థానికురాలైన తనను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవిలతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ రూరల్ పార్టీ అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ పరిధి కాజలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రభంజనం సృష్టిద్దాం



పెనుమాకలో ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక నాయకులు



మహానాడు ప్రచారంలో కరపత్రాలు అందజేస్తున్న పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల సోమిరెడ్డి

- తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం
- పెనుమాక, పోలకంపాడు, ఉండవల్లి, కుంచనపల్లి, ప్రాతూరు, చిర్రావూరు, కొలనుకొండ, వడ్డేశ్వరం గ్రామాల్లో ప్రచారాలు చేపట్టిన స్థానిక నాయకులు

తాడేపల్లిరూరల్ : మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యకు ఈవీఎం ప్యానల్‌లో 1వ నెంబర్ వద్ద ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యకు 4వ నెంబర్ వద్ద మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. పెనుమాకలో రెండు బృందాలు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పార్టీ అధ్యక్షులు మేకా దామేష్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు మేకా శివారెడ్డి, బొక్కా ప్రసన్న కుమార్ (నాని), పులి భుజంగరావు, బషీర్, అన్నూరి ప్రభాకర్‌రెడ్డి, స్థానికంగా ఉన్న వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉండవల్లి హరిజన వాడలో జేసీఎస్ మండల కన్వీనర్ అనిల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తుండగా, ఉండవల్లిలోని పలు ప్రాంతాల్లో పార్టీ అధ్యక్షులు దంటు గోవర్ధన రెడ్డి, కళ్ళం పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేకల హనుమంతరావు తదితరులు ప్రచారం చేశారు. పోలకంపాడులో తోక సత్యనారాయణ యాదవ్, బత్తుల ప్రభుదాస్ యాదవ్, కొండలరావు యాదవ్, రాజేష్ తదితరులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంచనపల్లిలో వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య, పార్టీ అధ్యక్షులు మిరియాల రాంబాబు, చిలకయ్య, విజయేంద్రరావు తదితరులు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాతూరులో మాజీ సర్పంచ్ మేరీరాణి, సంకురు మరియబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రెడ్డిబత్తుల సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు తదితరులు ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. చిర్రావూరులో సొసైటీ అధ్యక్షుడు మేకల సాంబశివరావు, బాజీ గంగాధర్ తదితరులు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేపట్టారు. కొలనుకొండలో నూతక్కి శ్రీను, గొడ్డిపాటి వెంకటేశ్వరరావు, షేక్ బాజీ, పఠాన్, ఖాసిం, మణి ఆధ్వర్యంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. వడ్డేశ్వరంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు కత్తిక రాఘవరావు, బీసీ సెల్ నాయకులు కత్తిక మల్లికార్జునరావు (బుల్లబ్బాయి), గొడవర్తి శ్రీనివాసరావు, చినరంగా షరీఫ్ ప్రచారం నిర్వహించగా ఇప్పటం, మెల్లెంపూడిల్లో జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, రాజారెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు.

తాడేపల్లి పట్టణ పరిధిలో...

తాడేపల్లి పట్టణ పరిధిలోని 10 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, జేసీఎస్ తాడేపల్లి పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, గోపి, బత్తుల దాసు, మేడా పండు, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అప్పికట్ల సంపూర్ణ పార్వతి, అనిల్, మాజీ కౌన్సిలర్ మాచర్ల అబ్బు, దర్శి విజయశ్రీ, స్నేహ సంధ్య, ఎండి గోరెల ఆధ్వర్యంలో పలు వార్డులలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.

ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



ప్రేమ్‌కుమార్(ఫైల్)

పట్నంబజారు: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలలలసి భర్తను హతమార్చిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాలు.. బుచ్చయ్యతోటలో నివాసం ఉండే కుక్కమూరి ప్రేమ్‌కుమార్(30) ఆర్టీసీ బస్టాండ్ వద్ద పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో ప్రకాశం జిల్లాకు చెందిన ప్రేమ్ కుమార్, అతడి భార్య భారతితో కలసి మూడేళ్ల క్రితం గుంటూరు వచ్చి బుచ్చయ్యతోటలో నివాసం ఉంటున్నారు. ఈనేపథ్యంలో భారతి లాలాపేట ప్రాంతానికి చెందిన గౌస్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. గుర్తించిన ప్రేమ్‌కుమార్ పలు మార్లు భారతిని వారించాడు. అయితే వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని, అతడి హతమార్చేందుకు సిద్ధమయ్యారు. గతనెల 28వ తేదీన గౌస్, ప్రేమ్‌కుమార్‌ను మద్యం తాగుదామని చెప్పి తీసుకెళ్లి, వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు ఖాళీ స్థలంలో మరో ఇద్దరితో కలసి హతమార్చాడు. అయితే తన భర్తను హతమార్చాలని భారతి, గౌస్‌ను కోరడంతో పక్కా ప్లాన్ చేసుకుని హత్య చేశారు. అనంతరం 28వ తేదీ రాత్రి తన భర్త కనిపించడం లేదంటూ భారతి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు కాల్ డేటా ఆధారంగా భారతి, గౌస్‌తో పలు మార్లు ఫోన్ మాట్లాడడాన్ని గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అయితే భారతి, హత్యకు పాల్పడిన గౌస్ పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నవ్వుతో వ్యాధులు దూరం

గుంటూరు మెడికల్: ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తపేటలోని ఎస్‌వీఆర్ షుగర్ హాస్పిటల్‌లో లాఫ్టర్ యోగ ప్రదర్శన, షుగర్ వ్యాధి చికిత్సలో నవ్వుల పాత్ర అంశంపై సదస్సు శనివారం నిర్వహించారు. సదస్సులో లాఫ్టర్ యోగ లీడర్ డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ నవ్వడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. ఎక్కువ మంది నేడు ఒత్తిడితో బాధపడుతున్నారని చెప్పారు. దీని వలన బీపీ, షుగర్, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు.

కోత కుట్టు లేకుండా పసరతిత్తి నాళంలో రాళ్లు తొలగింపు

- గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల ప్రతిభ
- అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్



శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న ఆదెమ్మతో డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు

గుంటూరు మెడికల్: కోత కుట్టు లేకుండా పసరతిత్తి నాళంలో రాళ్లు తొలగించి జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల బృందం ప్రతిభ చాటింది. వివరాలు.. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన ఆదెమ్మ పచ్చకామెర్లతో ఏప్రిల్ 17వ తేదీన గుంటూరు జీజీహెచ్‌లోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓపీకి వచ్చారు. రోగికి వివిధ పరీక్షలు చేసి వార్డులో చేర్పించారు. డాక్టర్ కవిత, డాక్టర్ నాగూర్‌బాషా పరీక్షించి పసరతిత్తి నాళంలో మూడు సెంటిమీటర్ల రాళ్లు ఉన్నాయని నిర్ధారించారు. ఈ రాళ్లను ఈఆర్‌సీపీ ద్వారా తీయాలని నిర్ణయించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ వెల్లడించారు. ఏప్రిల్ 24న మత్తు ఇచ్చి బెలూన్ ద్వారా విజయవంతంగా రాళ్లను తీశారు. రోగి ఆరోగ్యంగా ఉండటంతో ఈ నెల 5న డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. రోగికి రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీద్వారా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. రోగి ఆరోగ్యవంతంగా ఇంటికి పంపించిన వైద్యులను శనివారం అభినందించారు. చికిత్స చేసేందుకు డాక్టర్ శివరామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ కుమార్, పీజీ వైద్యులు, మత్తు వైద్యులు ఎం.పోలయ్య, విష్ణు మహేష్ పాల్గొన్నారు.

ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అప్పగింత

గుంటూరు మెడికల్: ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉన్న ఓ రోగి గుంటూరు జీజీహెచ్‌కు వచ్చింది. చికిత్స అనంతరం రోగికి అవసరమైన వైద్య పరికరం ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను రోగి ఇంటికి జీజీహెచ్ వైద్యులు పంపించారు. ఆరు నెలల అనంతరం రోగి కుదటపడడంతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను రోగి బంధువులు శనివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళ తండ్రి చంద్ర శేఖర్ ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఇంట్లో ఉంచుకోకుండా తిరిగి ఆసుపత్రికి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ బత్తులవెంకట సతీష్ కుమార్, జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధూర పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీ కృష్ణార్జున యుద్ధం ప్రదర్శన



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలోని అన్నమయ్య కళావేదికపై శనివారం రాత్రి శ్రీకృష్ణార్జున యుద్ధం పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. ఈశ్వర వరప్రసాద పరిషత్ సౌజన్యంతో శ్రీలక్ష్మీ నరసింహ నాట్యమండలి ధర్మపురి ఆధ్వర్యంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచయితగా, డాక్టర్ సంగనభట్ల నరసయ్య దర్శకత్వం వహించారు.

శ్రీకృష్ణుడిగా డాక్టర్ నరసయ్య, అర్జునుడిగా నరహరి శర్మ, గయుడు, సాత్యకిగా బొజ్జ రాజగోపాల్‌శర్మ, నారథుడిగా సంగనభట్ల రామకష్టయ్య పాత్రధారులుగా వ్యవహరించారు. పుడమి గ్రూపు చైర్మన్ ముత్తవరపు సురేష్ మాట్లాడుతూ నాలుగు తరాలుగా ఒకే సంస్థ పౌరాణిక నాటకం ప్రదర్శించడం తెలుగు ప్రేక్షకుల అదృష్టమని అన్నారు. అనంతరం పాత్రధారులను, సాంకేతిక నిపుణులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల సినీ నటులు, దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు, దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు సీహెచ్.మస్తానయ్య, సాహిత్యవేత్త మోదుగుల రవికృష్ణ, సెట్లం చంద్ర మోహన్ పలువురు పౌరాణిక నాటకాభిమానులు పాల్గొన్నారు.

మండే ఎండలకు రహదారులు నిర్మానుష్యం

ఉష్ణోగ్రతలు పెరుగుదలతో ఉక్కపోతతో అల్లాడిపోతున్న జనం



తాడికొండలో మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న రహదారి

తాడికొండ: మే నెలలో భానుడు తన విశ్వరూపాన్ని చూపిస్తుండటంతో ఎండలు మండిపోతున్నాయి. వేడికి ఉక్కపోత కూడా తోడవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శనివారం 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం రోడ్లపైకి వచ్చేందుకు సైతం భయాందోళనకు గురవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. రోహిణీ కార్తెకు ముందే ఈ పరిస్థితి ఉంటే కార్తె ప్రారంభమైన తరువాత పరిస్థితి ఏంటని వృద్ధులు వాపోతున్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

హాజరు కానున్న కిలారి రోశయ్య, మురుగుడు లావణ్య, మురుగుడు హనుమంతరావు, ఆర్కే

తాడేపల్లిరూరల్ : వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలంటూ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్యలు ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, గుంటూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. డోలాస్‌నగర్, గాంధీనగర్, ప్రకాష్‌నగర్, బాబూ జగ్జీవన్‌రావు కాలనీ, నులకపేట మీదుగా బ్రహ్మానందపురం వరకు, సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి సాయిబాబా గుడి నుంచి ప్రారంభమై ముగ్గురోడ్డు, సలాంసెంటర్, ఉండవల్లి సెంటర్, నెహ్రూబొమ్మ సెంటర్, ఉండవల్లి సెంటర్, కెఎల్ రావు కాలనీ, సీతానగరం, బోటుయార్డు, సుందరయ్యనగర్ కట్ట, మణిపాల్ హాస్పిటల్ మీదుగా విజయవాడ క్లబ్ వరకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సంక్షేమం అందాలంటే ఫ్యాన్ తిరగాల్సిందే



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న సంతోష రూపవాణి

తాడేపల్లిరూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నుంచి బరిలో నిలిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్యకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి ఆధ్వర్యంలో శనివారం నల్లమేలకవారి పాలెంలో ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు మన ఇంటి వద్ద నుంచి అందుకునే విధంగా చేశారని అన్నారు. దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, డొంక రోడ్లు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు (డివిఆర్), వైఎస్సార్ సీపీ నాయకులు జమ్ముల లోకేష్, ఆళ్ల మహేష్, రాచకొండ శంకర్, ఉయ్యూరు మారుతి ప్రసాద్, దానబోయిన నాగేశ్వరరావు, తాడిబోయిన వాసు, తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌కు విశేష స్పందన

నియోజకవర్గంలో ఓటు వినియోగించుకున్న 214 మంది వృద్ధులు, వికలాంగులు



వృద్ధురాలితో ఓటు వేయిస్తున్న పోలింగ్ సిబ్బంది

తాడికొండ: శనివారం తాడికొండ నియోజకవర్గంలో మొత్తం 214 మంది వృద్ధులు, వికలాంగులు హోం ఓటింగ్ అవకాశం వినియోగించుకున్నట్లు ఎన్నికల నిర్వహణాధికారి ఎం గంగరాజు తెలిపారు. 449 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా శుక్ర, శనివారాల్లో మొత్తం 336 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు.

హోం ఓటింగ్‌కు స్పందన

ఫిరంగిపురం: మండలంలోని పలు గ్రామాల్లో రెండు టీంలతో కూడిన పోలింగ్ అధికారులు శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా హోం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. పదో రూట్ అధికారి వెంకటేశ్వర్లు మునగపాడు, పొనుగుపాడు, గుండాలపాడు గ్రామాల్లో 25 మంది ఓటర్లతో హోం ఓటింగ్ తీసుకున్నారు. రూట్ నెంబరు తొమ్మిదికి సంబంధించి ఫిరంగిపురంలో 25 మంది వృద్ధులు, వికలాంగులతో హోం ఓటింగ్ వేయించినట్లు రూట్ అధికారి తిరుమలేష్ చెప్పారు. మొత్తం 80 మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 50 మంది తమ హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారు.

ముగిసిన బైబిల్ శిక్షణ తరగతులు



కిరీటాలు ధరించి ఊరేగింపు నిర్వహిస్తున్న చిన్నారులు

తాడేపల్లిరూరల్ : యేసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటే పరలోక రాజ్యం ప్రాప్తిస్తుందని నూతన యెరూషలేము ప్రార్థనా మందిరం దైవ సేవకులు ఐజక్ చార్లెస్ అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లిలో యెరుషలేము ప్రార్థనా మందిరంలో గత నెల 24 నుంచి 10 రోజుల పాటు నిర్వహిస్తున్న విరామ బైబిల్ పాఠశాల తరగతులు శనివారంతో ముగిశాయి. విరామ బైబిల్ పాఠశాల తరగతులలో భాగంగా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు పిల్లలకు బైబిల్ కథలు, మిషనరీల జీవిత చరిత్రలు, గోత్ర కర్తల విశ్వాసం, క్రాఫ్ట్స్, గేమ్స్, యాక్షన్ సాంగ్స్, వర్క్ బుక్స్, పప్పెట్ షో వంటి కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులు కిరీటాలు ధరించి ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహోదరులు డైమండ్ రాజు, ప్రకాష్‌రావు, మేరిబాబు, ఆనందరాజు, తిమోతి, కర్మేల్ ప్రకాష్, దైవ సేవకురాలు ప్రిస్కిల్లా చార్లెస్, ఎస్తేరు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

దాసరి నారాయణరావుకు ఘన నివాళి



దాసరి నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి

లక్ష్మీపురం: సినీ దర్శకుడు డాక్టర్ దాసరి నారాయణరావు చిరస్మరణీయుడని అవగాహన సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి, సినీ దర్శకులు కె.జయకుమార్ అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో శనివారం దాసరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 44 ఏళ్ల పాటు చిత్ర పరిశ్రమలో కొనసాగి ఎంతో మందికి సినీ జీవితాన్ని ప్రసాదించడంతో పాటు పరిశ్రమకు పెద్ద దిక్కుగా కొనసాగిన దాసరి జయంతిని డైరెక్టర్ డే గా తెలుగు చలన చిత్రం దర్శకులు సంఘం నిర్వహించడం అంటే ఆయనకు ఎంతటి గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. అనంతరం సంస్థ సభ్యులు సినీ రంగ విశ్లేషకులు ఎ.అమరాచారి, సంస్థ సాంస్కృతిక కార్యక్రమాల కో ఆర్డినేటర్ బిళ్లా ఆశోక్, గాయకులు సాయిబాబు, రాజశేఖర్ తదితరులు నివాళులర్పించారు. రాష్ట్రంలో పెన్షన్ దారులకు పెన్షన్‌ను బ్యాంకు ఖాతాలో వేస్తామని చెప్పి రకరకాల కారణాలతో చార్జీలు వసూలు చేయడం దారుణమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచంపై ఉన్న వారికి ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేస్తామని చెప్పి బ్యాంకుల్లో జమ చేసి నానా ఇబ్బందులకు గరి చేయడం అన్యాయమని అన్నారు. పెన్షన్ దారుల వద్ద ఎటువంటి చార్జీలను వసూలు చేయరాదని, ఇప్పటి వరకూ వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇచ్చి వేయాలని డిమాండ్ చేశారు.